రాగం : తాళం : గానం : అమృతవర్షిణి
రచన : వారణాసి నాగలక్ష్మి సంగీతం : కె. రామాచారి

# 195. ఆమనిలో

ప ॥ ఆమనిలో ఓ కోయిలలా, ఓ పాట పాడాలంటే
ఈ వనిలో రాచిలుకై, రాగలు తీయాలంటే
గుండెల్లో తడి ఉండాలి, వెంటాడే స్వరముండాలి
తోడుగా ఓ తాళం చాలమ్మా!
సరదాలే వికసించేలా పరదాలే తొలగించేలా
ఉల్లాసం ఉంటే మేలమ్మా! ॥ ఆమనిలో ॥

చ ॥1 గుబులే పుట్టించే శిశిరానికి వెనకే కదిలే వాసంతమే
దిగులే కమ్మేసే తిమిరానికి వెనకే వెలిగే ప్రత్యూషమే
ఉప్పొంగే హృదయంకోసం ఉదయించే నాదంలా
చిరునవ్వుల పువ్వే చాలమ్మా మనసుల్లో పొంగే మోదం మొగ్గల్లో గంధంలా
మమతై వ్యాపిస్తే మేలమ్మా ॥ ఆమనిలో ॥

చ ॥2 విరిసే వెన్నెల్లో విరిబాలలా కురిసే వానల్లో గోదారిలా
మహిలో మధుమాసం తారడగా హృదిలో మమకారం నిండేనుగా
మదిలో ఒక రాగం పొంగి పెదవులపై పాటైతే అది పంచే హర్షం చాలమ్మా
రాగానికి భావం తోడై తాళంతో పయనిస్తే ఆ జంటకు సాటే లేదమ్మా ॥ ఆమనిలో ॥